# భారతీయ జనతా పార్టీ

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

తేదీ: పిబ్రవరి 12, 2014

## <u>పత్రికా ప్రకటన</u>

బీజెపీ జాతీయ అధ్యక్షులు శ్రీ రాజ్నాధ్ సింగు గారు ఆంధ్ర ప్రదేశ్ ఎం.ఎల్.ఎ. శ్రీ ఎన్నం శ్రీనివాస రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ విభజన విషయంలో బీజెపీ సీనియర్ నాయకులు శ్రీ వెంకయ్య నాయుడుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రస్థాయిలో తప్పుబట్టారు. ఆ ఎం.ఎల్.ఎ. పై సరిన చర్య తీసుకోవాలని ఆయన రాష్ట్ర బీజెపీ అధ్యక్షులు శ్రీ జి. కిషన్ రెడ్డిని ఆదేశించారు.

శ్రీ శ్రీనివాస రెడ్డి గారు పిదప ఆ వ్యాఖ్యల విషయంలో క్షమాపణ కోరారు. ఎం.ఎల్.ఎ. తన తప్పును తెలుసుకొన్నారు, క్షమాపణలు తెలిపారు గనుక, ఆ విషయంలో ఎం.ఎల్.ఎ. పై చర్య తీసుకోవలసిన అవసరం ఇక లేదని, శ్రీ వెంకయ్య నాయుడు గారు జాతీయ, రాష్ట్ర అధ్యక్షులకు తెలిపారు.

ఈ సంఘటన నేపధ్యంలో పార్టీ నాయకులు బహిరంగంగా అసభ్యమైన, అనవసరమైన వ్యాఖ్యలు చేయకుండా చూడాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షున్ని శ్రీ రాజ్నాధ్ సింగు గారు ఆదేశించారు.

తప్పుచేసిన ఎం.ఎల్.ఎ. ను కాపాడేందుకు బీజెపీ జాతీయ కార్యవర్గం సభ్యులు శ్రీ పి. చంద్రశేఖర్ గారు చేసిన వ్యాఖ్యలను కూడా శ్రీ సింగు గారు తప్పుపట్టారు. ఆయన ఈ విషయంపై రాష్ట్ర అధ్యక్షుని నివేదికను కోరుతూ, అది అందిన తరువాత తగిన చర్యలు చేపడతామని తెలిపారు.

కొన్ని వర్గాల వారి నుండి కేంద్ర పార్టీ సీనియర్ నాయకులకు వస్తున్న బెదిరింపులను దృష్టిలో పెట్టుకొని ఆయన పార్టీ సభ్యులను క్రమశిక్షణతోను, గౌరవంగాను వ్యవహరించమని ఆదేశించారు. కాంగ్రెస్ యెక్క నక్క జిత్తులను మనసులో పెట్టుకొని, వాటికి బలి కాకుండా ఉండాలని రాష్ట్రంలోని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

తెలంగాణా ఏర్పాటుకు బీజేపీ కట్టుబడి ఉన్నదనీ, కానీ సీమాంధ్ర ప్రజల మనోభావాలను విస్మరించరాదని కోరుతూ, శ్రీ రాజ్నాథ్ సింగు తమ పార్టీ ఆలోచనను మరోసారి వివరించారు.

**(ఇంజినీర్ అరుణ్ కుమార్ జైన్)**

*ఆఫీసు సెక్రటరి*